# పాములపాడులో గట్టు.శంకర్ గౌడ్ మినీ ఇండస్ట్రీ(టీ కప్పుల, ప్లేట్ల తయారీ కుటీర పరిశ్రమ)ను రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించిన కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్



**పాములపాడు నవంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్):–** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న, నిరుద్యోగ యువతీ,యువకులు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని, స్వయం ఉపాధి పొందాలని సెంట్రల్ కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాములపాడులోని, గట్టు.శంకర్ గౌడ్ మినీ ఇండస్ట్రీ (టీ కప్పుల, ప్లేట్ల తయారీ కుటీర పరిశ్రమ)ను సెంట్రల్ కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్(ఐఆర్ఎస్)కు పాములపాడు శ్రేయోభిలాషి గట్టు. శంకర్ గౌడ్ (ఇండస్ట్రీ) ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గట్టు శంకర్ గౌడ్ పాములపాడులో ఈ ఫ్యాక్టరీని ప్రారంభించి 22 కుటుంబాలకు జీవనోపాధిని కల్పించడం చాలా గొప్ప విషయం అన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తులో ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వతహాగా నూతన వ్యాపార రంగంలోకి ప్రవేశించి, చిన్నచిన్న సంస్థల స్థాపించి పది మందికి ఉపాధి చూపాలన్నారు, అటువంటి వారికి తనవంతుగా సహాయ, సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేయడం జరిగింది. పాములపాడు మండలం, జూపాడుబంగ్లా పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల. సంజీవరాయుడు, మహానంది రెడ్డి, ఎల్లగౌడ్, సిద్దగౌడ్, వినోద్ కుమార్, లింగేశ్వర్ గౌడ్, మల్లయ్య, కిట్టు, మనీ, ముద్రగడ శ్రీనివాసరావు, సుధాకర్, దినేష్, దక్క.శ్రీకాంత్, రాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత -జీవనగీత

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



**నందికొట్కూరు, నవంబర్ 4, రిపబ్లిక్ న్యూస్ ::** భగవద్గీత మానవుడు ఎలా శ్రేష్ట మానవుడుగా పరిణతి చెందవలెనో, జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవలెనో తెలుపుతుందని, భగవద్గీత జీవనగీత అని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని నవనంది విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం విద్యార్థులకు ఉచితంగా అందించే కార్యక్రమంలో వారు విద్యార్థులను ఉద్దేసించి భగవద్గీతపై ప్రవచించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు మాట్లాడుతూ విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని, అప్పుడే సమాజంలో దుష్పరిణామాలు దూరమవుతాయన్నారు. నవనంది విద్యాసంస్థల అధినేత శ్రీధర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు శివశంకర రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులందరికీ మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాదం అందించారు.



# జిల్లాస్థాయి కరాటే పోటీలలో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థుల ప్రభంజనం .

**వెలుగోడు నవంబర్ 4 రిపబ్లిక్ న్యూస్** జిల్లా జీత్ కునే డు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల, స్వామి వివేకానంద ఆడిటోరియం నందు జిల్లా స్థాయి కరాటే పోటీలు మరియు రాష్ట్రస్థాయి సెలక్షన్స్ జరిగాయి.ఈ పోటీలలో వెలుగోడు పట్టణ లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు జె అశ్వక్ ఫుల్ హాక్ 40 కేజీల కేటగిరి నందు మొదటి స్థానం, వై నాగ జస్వంత్ రెడ్డి 85 కేజీల కేటగిరి నందు మొదటి స్థానం, ఎస్ ఇర్ఫాన్ 65 కేజీల కేటగిరి నందు మూడో స్థానం నిలిచారని అదేవిధంగా రాష్ట్ర స్థాయికి ఎన్నుకోబడ్డారని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్ తెలిపారు.ప్రధానోపాధ్యాయురాలు అప్పియ ప్రశాంత . ఉపాధ్యాయులు ప్రతిభ చాటిన విద్యార్థులను, విజేతలగా నిలవడానికి కృషి చేసిన మాస్టర్ జై చంద్రబాబు ను అభినందించారు.



# శిల్పా కుటుంబం నిరంతరాయంగా ప్రజా సేవలను అందిస్తోంది...




**– ప్రజా సేవలోనే, ప్రజలతోనే ఎల్లపుడూ... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి**

**నంద్యాల, నవంబర్ 4, రిపబ్లిక్ న్యూస్ ::** శిల్పా కుటుంబం గత రెండు దశాబ్దాలకు పైగా శిల్పా సేవా సమితి కార్యక్రమాలను నిరంతరాయంగా కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సేవలను అందిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారము శిల్పా సేవా సమితి కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనిట్ లిమిటెడ్ అనంతపురం వారి ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల పాలక వర్గ సభ్యులకు మరియు సభ్యులకు సహకార సంఘం నిర్వహణ, విధులు, భాధ్యతలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి హాజరై అర్హులైన 189 మంది మహిళలకు 30లక్షల 20వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో రాయల సీమ సహకార శిక్షణా కేంద్రం కో ఆపరేటివ్ విద్యా కమిషనర్ నరసింహా రెడ్డి, రిసోర్స్ పర్సన్ భాస్కర్ రెడ్డి స్వయం సహాయ క మహిళలకు శిక్షణ అందించారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలకు పైగా నంద్యాలలో శిల్పా సేవా సమితి అధ్వర్యంలో నిరంతరంగా పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. పేదింటి మహిళల ఆర్థిక స్వావలంబన శిల్పా మహిళా సాహకార్ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని, ఐతే తాము చేస్తున్న సేవా కార్యక్రమాలు సవ్యంగా కొనసాగకుండా కొందరు అడ్డుకొనే



ప్రయత్నాలు చేయడం సరికాదని హితవు పలికారు. ప్రజలకు అందించే సేవా కార్యక్రమాలు చేయడంలో తమతో పోటీ పడాలే తప్ప అనవసర విమర్శలు తగవన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయల స్టాల్ ను ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ ప్రారంభించారు.

**పాములపాడు నవంబర్ 4 (రిపబ్లిక్ న్యూస్):–** పాములపాడులోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో ఐ సి ఆర్ పి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు స్టాల్ ను ఎంపీడీవో– యన్.చంద్రశేఖర్ ప్రారంభించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయల ప్రత్యేక స్టాల్ ను ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, కే.సి. కెనాల్ వర్క్ ఇన్స్పెక్టర్ జె.నాగేశ్వరుడు, వెలుగు ఏపిఎం–ఉమామహేశ్వరి, నాయక్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సుబ్బయ్య, చెంచయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్, తదితరులు పరిశీలించడం జరిగింది

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రసానిక ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకుండా మనకు ప్రకృతిలో లభించే సహజమైన ఆవు పేడ, ఆవు మూత్రం పదార్థాలతో తయారుచేసే కషాయాలతో “పండించే దానిని ప్రకృతి వ్యవసాయం”అంటారు.

ప్రధాన పంటకు అయ్యే ఖర్చు అంతర్పంటల ద్వారా వచ్చే ఆదాయంతో సర్దుబాటు చేసుకొని ప్రధాన పంట ద్వారా వచ్చే ఆదాయం మిగిలే విధంగా చేసే వ్యవసాయాన్ని, పెట్టుబడి లేని సాయాన్ని ప్రకృతి వ్యవసాయం అంటామన్నారు.

ఇది సంఘం మహిళలతోని మొదలు పెట్టడం జరిగిందన్నారు. అలాగే సంఘం మహిళలతోని ఇండ్ల దగ్గర చిన్నచిన్న కుండీల ద్వారా గాని స్థలాలు ఉంటే సెంటు ఆరు సెండ్లు పెరటి తోటలు వేసుకోవడం ద్వారా పొలాలు ఉన్నవాళ్లు 10 సెంట్లు, లేకపోతే 15 సెంట్లు ఏటీఎం మోడల్ రూపంలో ఎనీ టైం మనీ సంపాదించుకోవచ్చు అన్నారు. సంఘం మహిళలకు



ఇంటిదగ్గర మనం వేసుకున్న పెరటి తోటలు గాని, కుండీలలో వేసుకున్న ఆకుకూరలు గానీ, రోజువారి ఆకుకూరలు అయ్యే ఖర్చులో 20,30 రూపాయలు మనకు మిగులుబాటు అవుతాయన్నారు. అలాగే బయట కొనుక్కున్న కూరగాయలతో మన ఆరోగ్యాన్ని మనమే పాడుచేసుకుంటున్నామన్నారు. కాబట్టి మనం ఇంటి దగ్గర వేసుకున్న సహజ సిద్ధంగా ఎలాంటి మందులు ఎరువులు వాడకుండా ఆవు పేడ, ఆవు మూత్రం ద్వారా చేసుకున్న కృత్రిమ ఎరువులతో సంఘం మహిళలతో కలిసి ఐసిఆర్పి- అలిమ్ సుల్తానా ఇంటిదగ్గర సామూహికంగా కషాయాలు తయారు చేస్తున్నారన్నారు. బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు కూడా చెప్పడం జరిగిందన్నారు. కషాయాలు, గాని, ఘనజీవామృతం, దవజీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అజ్ఞాసరం ఇలాంటివి తయారు చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యం మనమే కాపాడుకోవడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రకృతి పరంగా పండించుకునే పంటలు, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవడం మంచిదని

ఇలాగే రాబోవు కాలంలో కూడా, మంచి స్థాయిలో ప్రకృతి వ్యవసాయం ఉండాలని ఆర్ వై ఎస్ఎస్–ఏపీసీఎన్ఎఫ్ సమస్త ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. ఇది మొదలు పెట్టడంతో ఈవీకే–విజయ్ కుమార్ కి “గుల్బేకియా” అవార్డు కూడా రావడం జరిగిందని, ఈ ప్రాజెక్టు అభివృద్ధి చేయడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

నంద్యాల జిల్లా డిపిఎం– నరేంద్ర రెడ్డి, అడిషనల్ డిపిఎం– అబ్దుల్ సలాం, యూనిట్ ఇంచార్జ్ చక్రవర్తి నాయక్, ఐ సి ఆర్ పిఎస్– యన్.ఎస్. అలీమ్ సుల్తానా, సిహెచ్.పుష్పలత, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అట్టహాసంగా ప్రారంభమైన పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి 8వ త్రోబాల్ టోర్నమెంట్




**- టోర్నమెంట్లో 100కి పైగా పాల్గొన్న తో బాల్ జట్లు**

**- మార్చ్ ఫాస్ట్ లో పాల్గొన్న జట్లు**

**- క్రీడా పోటీల జెండాలను ఆవిష్కరించిన అతిధులు**

**- క్రీడలకు కేంద్ర బిందువుగా శ్రీ గురురాజా విద్యాసంస్థలు**

**నంద్యాల, నవంబర్ 4, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల పట్టణంలోని శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ టోర్నమెంట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల క్రీడా మైదానంలో ఎనిమిదవ జిల్లా స్థాయి త్రో బాల్ పోటీలను అతిధులు ప్రారంభించారు. ముందుగా మైదానంలో ఏర్పాటు చేసిన పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ టోర్నమెంట్ జెండాను, క్రీడా పతాకాలను అతిధులు ఎగురవేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో 100కు పైగా త్రోబాల్ జట్లు పాల్గొనగా క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి విగ్రహానికి అతిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెమోరియల్ త్రోబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీరాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గోపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎస్ బేగ్, శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ ప్రమోటింగ్ గవర్నర్ గౌతమ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి శివకుమార్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి రవికృష్ణ, ఎస్ డి ఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు కొండారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి స్మారకార్థం ప్రతి ఏడాది ఆయన పేరు మీద జిల్లా స్థాయిలో త్రోబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఎంతో మంది క్రీడా జట్లు తాము నిర్వహించిన పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అపార అనుభవాన్ని పొంది జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పథకాలు సాధించారని గుర్తు చేశారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే తాము పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎనిమిదవ జిల్లా స్థాయి టోర్నమెంట్ లో 100 చెట్లు పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీ రామకృష్ణ కళాశాలల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడలకు నంద్యాల కేంద్రబిందువుగా మారిందని అన్నారు. శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం తనకు ఆనందంగా ఉందని, జిల్లాస్థాయి పోటీలతో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు తయారవుతారని తెలిపారు. క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం నింపేలా ఇలాంటి పోటీలు మరిన్ని నిర్వహించాలని అన్నారు. సందర్భంగా మాజీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో త్రోబాల్ పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. జిల్లాస్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థలు, శ్రీ గురు రాజా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. క్రీడా పోటీలు నిర్వహించడం అసాధ్యమని ఎంతో వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని, వాటన్నింటినీ పక్కనపెట్టి క్రీడాకారుల అభ్యున్నతి కోసం పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పాఠశాలలో విద్యకే ప్రాధాన్యత ఇవ్వకుండా పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగేలా శిక్షణ ఇప్పిస్తున్న శ్రీ గురు రాజా పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలను నిర్వహించడం తాను ఎన్నడూ చూడలేదని, ప్రభుత్వం తరఫున నిర్వహించే పోటీలో కాకుండా విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల ప్రారంభోత్సవానికి రావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలన్న ఆలోచన లేకుండా క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇస్తూ వారిని ఉన్నత స్థాయికి ఎదిగేలా పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా చూసుకోవాలని తాము ఎందుకు ఓడిపోయాం అన్నది తెలుసుకుంటే విజయం వారి ముంగిటికీ చేరుతుందని అన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ క్రీడలు అంటే నంద్యాలలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థలు, శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలనే గుర్తుకు వస్తుందనేలా పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో త్రోబాల్ పోటీలను గత ఏడు సంవత్సరాలుగా నిర్వహించడం చాలా సంతోషం నియమని, మరిన్ని క్రీడా పోటీలను నిర్వహించి క్రీడాకారులకు ఉత్సాహాన్ని నింపాలని కొనియాడారు. ఎస్ డి ఆర్ విద్యాసంస్థల అధినేత శనివారపు కొండారెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొనే జట్లు మరింత అనుభవం సాధించి రాష్ట్ర జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేలా ఎదగాలని గుర్తు చేశారు. నంద్యాల ఖ్యాతిని రాష్ట్ర జాతీయ స్థాయిలో నిలపాల్చిన బాధ్యత క్రీడాకారులపై ఉందని తెలిపారు.

# తెలుగు జలాశయంలో గుర్తుతెలియని యువకుని శవం

**వెలుగోడు నవంబర్ 4 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు బ్యాలెన్స్ రిజర్వాయర్ లో ఓశవం తేలాడుతూ ఉందని పోలీసులకు సమాచారం అందింది ఈ సమాచారం మేరకు ఎస్ఐ విష్ణు నారాయణ తన సిబ్బందితో కలిసి రిజర్వాయర్ వద్దకు చేరుకొని మత్సకారుల సహాయంతో శవాన్ని రిజర్వాయర్ ఒడ్డుకు తీసుకొచ్చారు మృతి చెందిన యువకునికి సుమారు 35 సంవత్సరాలు నుండి 40 సంవత్సరాలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు.ఆకుపచ్చ బ్లూ , గోధుమ కలర్ లైట్ చెక్స్ షర్టు , బ్లూ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు ఈ మృతదేహానికి సంబంధించి వివరములు తెలిసి ఉంటే పోలీస్ స్టేషన్లో తెలియపరచాలన్నారు .కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు.



